అందరివాడు అంబేడ్కర్


వాజేడు: నివాళులర్పిస్తున్న తహసీల్దార్ సిబ్బంది


వాజేడు: వైద్యశాలలో..


వెంకటాపురం(కె): తహసీల్దార్ కార్యాలయంలో..


కన్నాయిగూడెం: ఎంపీడీఓ కార్యాలయంలో..

అంబేడ్కర్ ఏ ఒక్క కులానికో.. మతానికో చెందినవాడు కాదని.. మానవ జాతి సమస్తం బాగుండాలని, ప్రతివర్గానికి సమాన ఫలాలు అందాలని ఆకాంక్షించిన గొప్ప మేధావి అని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా వాడవాడలా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


వెంకటాపురం(కె): వేడుకల్లో జెడ్పీటీసీ


ములుగు: నివాళులర్పిస్తున్న ఎంపీపీ


గోవిందరావుపేటలో..


కాశిందేవిపేటలో..


పూలమాల వేస్తున్న డీఎంహెచ్ఓ అప్పయ్య


ఏటూరునాగారం: అటవీశాఖ కార్యాలయంలో..


సామాజిక ఆస్పత్రిలో..


కాంగ్రెస్ ఆధ్వర్యంలో..


నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు


ఏటూరునాగారం: గ్రామ పంచాయతీలో..

క్లుప్తంగా

నేడు నీటి సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి రూరల్: నేడు 15 (శనివారం) భూపాలపల్లి పట్టణంలో నీటి సరఫరాకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు, పైపులైను బిగించుట, మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్న నేపథ్యంలో భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కల్గుతుందని డీఈ ఈఈ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లి పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



మహాముత్తారం(మల్హర్): మల్హర్ మండలంలోని తాడిచర్ల మానేరువద్ద భూపాలపల్లి మండలం నేరేడుపల్లికి చెందిన కొంతమంది నాలుగు ట్రాక్టర్లలో ఇసుకను లోడ్ చేస్తున్న క్రమంలో శుక్రవారం కొయ్యూర్ పారెస్టు సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందితో దాడిచేసి నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ట్రాక్టర్లను రేంజ్ కార్యాలయానికి తరలించి కేసునమోదు చేసినట్లు తెలిపారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: మండలంలోని వేములపల్లి, పోతుగల్ గ్రామాల్లోని వాగుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. వేములపల్లి వాగు నుంచి వరికోల్ గ్రామానికి చెందిన చెక్క కుమారస్వామి, మాసు తిరుపతి, పోతుగల్ వాగు నుంచి అదే గ్రామానికి చెందిన చింతల రవి నంబర్ లేని ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు సదరు వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి ఇసుక అనుమతి లేకుండా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వాహనాలను ఠాణాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మహాముత్తారం: మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన రైతు లింగంపల్లి సాంబయ్య(62) క్రిమిసంహారక మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 15రోజుల క్రితం కుటుంబసభ్యులతో కలిసి వ్యవసాయ పనులకు వెళ్లిన సాంబయ్య మధ్యాహ్నం సమయంలో కుటుంబ సభ్యులు సమయానికి భోజనం అందించలేదని ఘర్షణ పడ్డాడు. అదేరోజు సాయంత్రం ఇంటికి చేరుకున్నాక పనిచేసినకూడా సమయానికి భోజనం అందించలేదని మనస్తాపానికి గురై ఇంట్లో గడ్డిమందు తాగాడు. ఈక్రమంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. భార్య కమల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై మహేందర్ తెలిపారు.

ఎంజేపీ గురుకులాల్లో ప్రవేశ పరీక్ష

మొగుళ్లపల్లి: మహాత్మా జ్యోతిరావు గురుకుల కళాశాలలో ఇంటర్, డిగ్రీలో ప్రవేశాల కోసం విద్యార్థులు ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని ఎంజేపీ గురుకుల ప్రిన్సిపాల్, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్ పూర్తయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 16 వరకు దరఖాస్తులు స్వీకరించి, 29న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

శతచండీ యాగం

ఎల్కతుర్తి : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో దివంగత టీడీపీ సీనియర్ నాయకుడు బోయినపల్లి రామారావు కొడుకు శ్రీధర్ రావు మూడ్రోజులుగా శతచండీ యాగం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు యాగానికి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. యాగంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

దంతాలపల్లి: కేటీఆర్‌ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని నిజామాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యుడు రమేష్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీక్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలన్నారు. నష్టపోయిన అభ్యర్థులకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. నేడు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో వరంగల్ కాకతీయ క్యాంపస్ నుంచి హనుమకొండ వరకు జరిగే నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సందెల శ్రీనువాస్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సురేష్, మధురిమ

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రి ఆవరణలో వైద్యశాలకు వచ్చే రోగుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్లు దిలీప్ కుమార్, మధురిమ, వాణి, శారద, నాగదేవి, స్వరూప, జోష్న, నర్సింగరావు, రాజు, భాస్కర్, లక్ష్మణ్, విజయ్, రంజిత్, కుమార్, సౌజన్య, మీనా, రాణి, రాము, వెంకన్న, కోటి, మురళి, సునీల్, సంతోష్, గంగాధర్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నర్సంపేట: నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్‌లో పని చేస్తున్న దడువాయి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, దడువాయి సంఘం రాష్ట్ర నాయకుడు పెరమండ్ల రవి, అధ్యక్షుడు గణిపాక సంజీవలు డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు మార్కెట్‌లో పని చేస్తున్న దడువాయి కార్మికులకు గెజిట్ ప్రకారం తూకం రేట్లు పెరుగుతాయని, ఆ గడువు పూర్తయి సంవత్సరం దాటినా తూకం చార్జీలు పెంచలేదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత మార్కెట్ కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడి అడ్తి వ్యాపారులు కార్మిక సంఘాల ప్రతినిధులతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఎర్రబెల్లి మల్లయ్య, కీసరి రాజీవ్, కనకయ్య, సదానందం, గోనెల మల్లయ్య, పాలబోయిన జగన్మోహన్, కీసరి వీరయ్య, మామిడాల కుమారస్వామి, బోయిని మహేష్, సదాశివుడు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది


సర్టిఫికెట్లు అందజేస్తున్న రవళిరాజ్

ములుగు రూరల్: అన్ని దానాల్లో రక్తదానం చాలా గొప్పదని చైల్డ్‌ఫండ్ ఇండియా –లింక్ వర్కర్ స్కీం వైద్యాధికారి రవళిరాజ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పత్తిపల్లిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్లని అన్నారు. గ్రామంలో యువత 10 యూనిట్ల రక్తం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నివేదిత రెడ్డి, డీఈఓ విజయ్ చందర్, కుమారస్వామి, ఏఎన్‌ఎం తిరుపతమ్మ, ఉప సర్పంచ్ వెంగళరావు, అజ్మీరా దేవేందర్, రాజేందర్, రామక్రిష్ణ, తిరుపతి, రవీందర్, రాజేష్, ధరంసోత్ శ్రీనివాస్, బాబు, గణేష్, భూక్య మురళి తదితరులు పాల్గొన్నారు.

'నిరుద్యోగ మార్చ్'ను విజయవంతం చేయాలి


వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

చిట్యాల: నేడు (శనివారం) వరంగల్ నగరంలో నిర్వహించనున్న నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ప్రశ్నపత్రాలను లీకేజీ చేస్తూ నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల న్యాయం చేసేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 15న వరంగల్‌లో నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని నిరుద్యోగులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, జిల్లా కార్యదర్శి మోర్తాల రాజేందర్, సీనియర్ నాయకులు గుండ సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గజనాల రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వల్లాల ప్రవీణ్, శ్రీహరి, జలిగాపు ఓదెలు, జయపాల్, నరేష్, జంజర్ల సురేష్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలలను ఆదుకుంటాం


పిల్లలతో మాట్లాడుతున్న సంక్షేమ సమితి సభ్యులు

కాటారం: అనాథ బాలలను అన్ని విధాలుగా ఆదుకుంటామని బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ పిరికి సుధాకర్, నందసాని రాజేంద్రప్రసాద్ అన్నారు. కాటారం మండలం మద్దులపల్లిలో అనాథలుగా మారిన బాలల ఇంటికి శుక్రవారం బాలల సంక్షేమ సమితి సభ్యులు చేరుకొని ఆరా తీశారు. కుటుంబ పరిస్థితులు, అనాథ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చదువు మధ్యలో ఆపేసిన బాలలను పాఠశాలలో చేర్పించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు అందించే స్పాన్సర్స్ షిప్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని తిమోతి బాలుర ఆశ్రమంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ జిల్లా ఇంచార్జి వెంకటస్వామి, రాజకొంరయ్య, సోషల్ వర్కర్ శైలజ, కుమార్. తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు చేయూత

మొగుళ్లపల్లి: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ఇద్దరు పిల్లలకు స్థానిక ఎస్సై జాడి శ్రీధర్ అండగా నిలిచారు. కొన్ని సంవత్సరాల క్రితం తల్లి, ఇటీవల తండ్రి అనారోగ్యంతో మరణించడంతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కూతురు రమ్య, కుమారుడు అభినయ్ అనాథలుగా దిక్కు తోచనిస్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీధర్ వారి ఇంటికి వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకుని క్వింటా బియ్యం అందించారు. మెట్టుపల్లి గ్రామానికి చెందిన దర్శనాల సురేష్ అనాథ పిల్లలకు రూ.2,000 ఎస్సై చేతుల మీదుగా అందజేశారు.

మతోన్మాదాన్ని తిప్పికొట్టాలి


ర్యాలీ నిర్వహిస్తున్న సంఘాల నాయకులు

మహబూబాబాద్ అర్బన్: మహనీయుల స్ఫూర్తితో దేశంలో జరుగుతున్న మతోన్మాదాన్ని తిప్పికొట్టాలని టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు మైస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి, రైల్వే స్టేషన్ సెంటర్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్, జ్యోతి బాపూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, జార్జిరెడ్డి చిత్ర పటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. రమేష్, విష్ణువర్ధన్, ఉపేందర్, సువర్ణ, సైదుల్ రెడ్డి, ఉపేందర్, అనిత, హరిని, మంజు, భార్గవి పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన అవినీతికి పరాకాష్ట

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ములుగు రూరల్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన అవినీతికి పరాకాష్ట అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లాకేంద్రంలోని పంచాయితీ గెస్ట్‌హౌజ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ సమయంలో నీళ్లు, నిధులు, నియమకాలు పేరుతో రాష్ట్రం సాధించుకుంటే ఏ ఒక్కటి అమలుకాక పోగా అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల కారణంగా పేపర్ లీకేజీలు జరిగాయని అన్నారు. పేపర్ లీకేజీకి బాధ్యుడిగా మంత్రి కేటీర్‌ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. పేపర్ లీకేజీలు అయినప్పటికి టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి తొలగించకపోవడంపై అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో టీఎస్‌పీఎస్సీ పరీక్షలు రాసిన నిరుద్యోగులకు రూ.లక్ష చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తికి నోటిఫికేషన్ తేదీలను ప్రకటించాలని అన్నారు. ప్రధాన మంత్రి మోదీ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అవినీతి లేని పాలన అందిస్తామని అన్నారు. నిరుద్యోగుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామని నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. నిరుద్యోగుల పక్షాన బీజేపీ పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి , జిల్లా ఇన్‌చార్జ్ బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, లెంగాణ పాలసీ అండ్ రిసెర్చ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూక్య రాజునాయక్, భూక్య జవహార్‌లాల్, బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్‌యాదవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, రాకేష్‌రెడ్డి, వాసుదేవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో భద్రంగా ఉండొచ్చు


ఎస్సైకి విరాళాలు అందజేస్తున్న గ్రామస్తులు

టేకుమట్ల(రేగొండ): సీసీ కెమెరాలతో భద్రంగా ఉండొచ్చని, కావున ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కోరారు. శుక్రవారం రేగొండ మండలంలోని రంగయ్యపల్లిలో మేము సైతంలో భాగంగా సీసీ కెమెరాలపై స్థానిక సర్పంచ్ దగ్గు సంధ్యావెంకన్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లోని కూడలీలో, రద్దీ ప్రాంతాల్లో.. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోని వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాల్పడే సులభంగా గుర్తించవచ్చని అన్నారు. వ్యాపారులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, కావున తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకరించాలని కోరారు. మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీల్లో త్వరలోనే అందరి సహకారంతో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నేర రహిత మండలంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సర్పంచ్, ఎంపీటీసీ విరాళాన్ని ఎస్సైకి అందించారు.

హెడ్ కానిస్టేబుల్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న ఎస్పీ, పోలీసులు

వెంకటాపురం(ఎం): వరంగల్ జిల్లా ఒగ్లాపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ గుగ్గిళ్ల ప్రసాద్ అంత్యక్రియలు శుక్రవారం తన స్వగ్రామమైన వెంకటాపురం మండల కేంద్రంలో జరిగాయి. ఈ అంత్యక్రియలకు ఎస్పీ గౌష్ ఆలం, ఓఎస్డీ అశోక్‌కుమార్ హాజరై నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎస్పీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. ములుగు జిల్లా పోలీస్ ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మరణించడం బాధాకరమని ఎస్పీ అన్నారు. ప్రసాద్ ధైర్యంగా పనిచేసేవారన్నారు. ప్రసాద్ కుటుంబ సభ్యులకు ములుగు జిల్లా పోలీసులు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ వచ్చేలా చూస్తామని, ఉద్యోగ అర్హత కలిగిన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు, భూపాలపల్లి ఓఎస్‌డీ అశోక్‌కుమార్, అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ హోమ్ కార్డు స్వామి, వెంకటాపురం ఎస్సై తాజొద్దీన్, ఇతర పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

బోరు మోటార్ అందజేసిన కౌన్సిలర్


భక్తులతో కౌన్సిలర్ శ్రీనివాస్

భూపాలపల్లి: భూపాలపల్లి పట్టణంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలోని తాగునీటి బోరుకు మోటార్‌ను 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు. నూతనంగా వేసిన బోరుకు మోటారు లేక భక్తులకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాస్ రూ.35వేల విలువైన మోటారును అందించి నీటి సరఫరాను ప్రారంభించారు. కార్యక్రమంలో అర్చకులు డింగరి మురళీక్రిష్ణమాచార్యులు, రాధాక్రిష్ణమాచార్యులు, హనుమాన్ మాలాధారులు, భక్తులు రమేష్, బాలాజీ వేణుగోపాల్, నాగపురి సమ్మయ్య, మీనం ప్రవీణ్ పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిన ప్రజాప్రతినిధులు, అధికారులు


హైదరాబాద్‌కు తరలిన ప్రజా ప్రతినిధులు, అధికారులు.

చిట్యాల: హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మండలం నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు శుక్రవారం తరలివెళ్లారు. ఎంపీడీఓ రామయ్య, ఎంపీఓ రామకృష్ణ, సర్పంచ్‌లు వెళ్లారు.